సగంమందికి పైగా అప్పుల బెడద!



జిల్లా జనాభాలో 55శాతం మంది రుణాలు తీసుకున్నవారే

మధ్యతరగతి నుంచి దిగువ మధ్యతరగతికి జారుకున్న రెండుశాతం

తాజా గణాంకాల ప్రకారం జిల్లాలో ప్రతి వందమందిలో 55 మందికి అప్పులున్నాయి.ఇటీవల జిల్లా బ్యాంకర్ల సంఘం చేపట్టిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది.సంపాదన పెరగకపోయినా విపరీతంగా పెరుగుతున్న ధరలు చాలామందిని రుణాల పాల్జేస్తున్నాయి. ఆదాయం తగ్గడం, స్తోమతకు మించిన ఖర్చులు, కుటుంబ బాధ్యతలు, పిల్లల చదువులు, అనవసరపు కొనుగోళ్ళు, ఆన్‌లైన్ బెట్టింగులు అప్పులకు కారణాలుగా కన్పిస్తున్నాయి. జిల్లాలో రెండుశాతం మంది ఇటీవల కాలంలో మధ్యతరగతి నుంచి దిగువ మధ్యతరగతికి చేరుకున్నారని సర్వేలో తేలింది. కుటుంబంలో సంపాదనపరుడు అకస్మాత్తుగా మరణించడంతో పేదరికంలోకి వెళ్ళిన కుటుంబాలు కొన్నయితే, స్తోమతకు మించి ఖర్చులు చేసి అప్పులపాలై అల్పాదాయవర్గంలోకి వెళ్లిన కుటుంబాలు మరికొన్ని వున్నాయి.

- చిత్తూరు కలెక్టరేట్, ఆంధ్రజ్యోతి

జిల్లా జనాభా	: 18,76,361
అప్పులున్నవారు	: 10,34,927
వ్యవసాయ ఆధారిత రుణాలు	: 1,48,558
పంట రుణాలు	: 5,13,530
ఎంఎస్ఎంఈ	: 42,930
ఇతరులు	: 20,418
ప్రణాళికేతర అప్పులు	: 2,17,635
విద్య సంబంధిత	: 4,120
గృహావసర రుణాలు	: 8,736
డ్వాక్రా రుణాలు	: 65,000
మెప్మా రుణాలు	: 15,000
సూక్ష్మరుణ సంస్థల రుణాలు	: 40వేలు

ఒకటి తీర్చేందుకు మరొకటి

ఆర్థిక స్థితిగతులను అనుసరించి తీసుకున్న రుణం చెల్లించేందుకు కొన్ని నెలల నుంచి సంవత్సరాల సమయం పడుతుంది. ఆ కాలంలో కొంతమందికి సంపాదన పెరిగితే, మరికొంతమందికి తగ్గుతోంది. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు,మందుల ఖర్చులు, నిత్యావసరాల కోసం ప్రతినెలా చేబదులు తీసుకుంటున్నారు. పండుగలు, ఫంక్షన్ల కోసం కొంతమంది అప్పులు చేస్తున్నారు.పండుగలకే పరిమితమైన వాయిదాల పద్ధతిని బ్యాంకులు ఏడాది పొడవునా ఇస్తుండడంతో అవసరం ఉన్నా, లేకున్నా గృహోపకరణాలను కొనుగోలు చేసి అప్పులపాలైన వారు కూడా ఎక్కువగానే వుంటున్నారు.డ్వాక్రా, మెప్మాల ద్వారా ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలు సైతం మహిళలకు తక్కువ వడ్డీ పేరిట రుణాలిస్తున్నాయి. ఇంట్లో అవసరాలకనో, బంగారం, చీటీలు, చిన్నపాటి వ్యాపారాలు పెట్టుకోవడం కోసం చాలామంది మహిళలు ఈ రుణాలు తీసుకుంటున్నారు.

భక్తులతో పోటెత్తిన కాణిపాకం

ఐరాల(కాణిపాకం), జనవరి1(ఆంధ్రజ్యోతి): జనవరి ఫస్టును పురస్కరించుకొని కాణిపాక ఆలయం బుధవారం భక్తులతో పోటెత్తింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి వరకు భక్తులు వరసిద్ధుడి దర్శనార్థం వస్తూనేవున్నారు. ఆలయ క్యూలైన్లు పూర్తిగా నిండి పోయి మాడ వీధుల దాకా భక్తులు కన్పించారు. దీంతో స్వామి దర్శనానికి సుమారు నాలుగు గంటలకు పైగా పట్టింది.భక్తులకు ఆలయం తరపున బాదంపాలు,బిస్కెట్లు,పులిహోర అందించారు.అన్నదాన కేంద్రంలో భక్తులకు బఫెట్ భోజనం అందించారు. ఆలయ ఈవో కిషోర్, ఈఈ వెంకటనారాయణ, ఏఈవోలు రవీంద్రబాబు,ఎస్వీకృష్ణారెడ్డి,హరిమాధవరెడ్డి, సూపరింటెండెంట్లు కోదండపాణి,వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు,చిట్టిబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వరసిద్ధుడి దర్శనార్థం విచ్చేసిన భక్తులు



ముఖ ఆధారిత హాజరుంటేనే

సచివాలయ సిబ్బందికి జీతాలు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కొందరు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఆలస్యంగా విధులకు వస్తూ, త్వరగా వెళ్ళిపోతున్నారనే విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే కొందరిదీ ఇదే పరిస్థితి.అదేమని ప్రశ్నిస్తే తాము క్షేత్రస్థాయిలో ఉన్నామని చెబుతున్నారు.వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిందేనని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈనెల నుంచి ముఖ ఆధారిత హాజరు ఉంటేనే జీతభత్యాలన్నీ వుంటాయని హెచ్చరించింది. సచివాలయ ఉద్యోగులు తమ సెల్‌ఫోన్‌లో ఉండే యాప్‌లో ఉదయం, సాయంత్రం హాజరు నమోదుకు ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ మేరకు యాప్‌లో కొన్ని మార్పులు చేసింది. డీసీడబ్ల్యూఎస్ హాజరు యాప్ వర్షన్ 2.2లో ఉదయం 10.30 గంటల్లోపు మాత్రమే హాజరు తీసుకుంటుంది. సాయంత్రం 5 గంటల తర్వాత కూడా రోజూ రెండు సార్లు బయోమెట్రిక్ లేదా ముఖ ఆధారిత హాజరు వేయాల్సివుంటుంది. అలా అయితేనే ఆ రోజు పూర్తివేతనం అందుతుంది. ఎవరైనా ఉద్యోగి ఉదయం ఒకసారి హాజరు నమోదుచేసి, సాయంత్రం వేయలేకపోతే ... ఆ రోజు క్యాజువల్ లీవ్ (సీఎల్)గా పరిగణిస్తారు. జీతాల బిల్లులు పెట్టేందుకు ముందునెల 23వ తేది నుంచి ప్రస్తుత నెలలో 22వ తేది వరకు ఒక్కనెలగా పరిగణిస్తారు.

- ఖజానాశాఖతో అనుసంధానం

వైసీపీ ప్రభుత్వ హయాంలో కూడా బయోమెట్రిక్ హాజరీ తప్పనిసరి చేశారు. అది కూడా రెండుసార్లు ముఖ ఆధారిత హాజరు, మూడుసార్లు బయోమెట్రిక్ హాజరు వేయాల్సివుండడంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల హాజరీ యాప్‌లో మధ్యాహ్న హాజరీని తొలగించింది. అయితే అప్పట్లో హాజరీ మూడు సార్లు వేయకపోయినా పట్టించుకోలేదు. ఇదే అదనుగా ఉద్యోగులు హాజరయ్యేవారు కాదు. దీంతో సచివాలయ ఉద్యోగులు రోజుకు విధిగా రెండుసార్లు సమయపాలన పాటించి హాజరు వేస్తేనే వేతనం వచ్చేలా ప్రభుత్వం ఖజానాకు అనుసంధానం చేసింది.



శీగలపల్లె ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో కలెక్టర్, ఎస్పీ,కడా పీడీ తదితరులు

సీఎం పర్యటనలో పలు ప్రారంభోత్సవాలు

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

కుప్పంలో అభివృద్ధి వెలుగులు

కుప్పం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన దాదాపు ఖరారైంది. టీడీపీ, ప్రభుత్వ వర్గాలనుంచి సేకరించిన సమాచారం మేరకు సీఎం ఈనెల 5వ తేదీ సాయంత్రం కుప్పం చేరుకుని, 7వ తేదీ మధ్యాహ్నం తిరుగు ప్రయాణం కానున్నారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ బుధవారం కుప్పంలో పర్యటించారు. కడా పీడీ వికాస్ మర్మత్‌తో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించి, అధికార వర్గాలకు తగు సూచనలు చేశారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో పూర్తయిన నూతన భవనాలను, కుప్పం మండలం శీగలపల్లెలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. నడిమూరులో సోలరైజేషన్ ప్రాజెక్టుకు సంబంధించి రెస్కో ఎండీ సోమశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండ్ కానున్న ద్రావిడ విశ్వవిద్యాలయం క్రీడామైదానాన్ని పరిశీలించారు.

- రెండు పరిశ్రమలకు శంకుస్థాపన

ముఖ్యమంత్రి చంద్రబాబు తన పర్యటనలో రెండు భారీ పరిశ్రమలకు శంకుస్థాపన చేయడం ద్వారా కుప్పం అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో మొదటిది మదర్ డెయిరీ తరపున సఫల్ పేరిట ఏర్పాటు కాబోయే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్. శాంతిపురం మండలం తమ్మిగానిపల్లె ప్రాంతంలో ఈ యూనిట్‌కోసం ఇప్పటికే 40 ఎకరాలు కేటాయించారు. ప్రధానంగా కుప్పం నియోజకవర్గ పరిధిలో టమోటా పండించే రైతులు అధికం. నిరంతరం ధరల హెచ్చుతగ్గులతో సతమతమవుతూ నష్టాలపాలై, అప్పులతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ సఫల్ ఒక వరం లాంటిది. సఫల్ యూనిట్ ద్వారా రైతులకు మేలురకమైన టమోటా సీడ్ అందిస్తారు. దిగుబడి వచ్చాక మొత్తం పంటను యూనిట్ ద్వారానే రైతులనుంచి కొనుగోలు చేస్తారు. ధర అట్టడుగుకు పతనమైనా సరే, రైతులకు గిట్టుబాటు ధర చెల్లిస్తారు. ఒకవేళ మార్కెట్టులో ధర ఎక్కువగా ఉంటే రైతులు అక్కడే అమ్ముకోవచ్చు. పంటను తమకే అమ్మాలన్న నిర్బంధమేదీ ఉండదు. ఇక శ్రీజ డెయిరీ మదర్ ప్లాంట్ ఇదే తమ్మిగానిపల్లె వద్ద మరో 40 ఎకరాలలో ఏర్పాటు కానుంది. ఇప్పటికే స్థల కేటాయింపు కూడా జరిగిపోయింది. శ్రీజ డెయిరీ ద్వారా ఇప్పటికే పాడి రైతులు నియోజకవర్గ పరిధిలో సుమారు 4 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి చేయిస్తూ, కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు శంకుస్థాపన చేయబోయే శ్రీజ డెయిరీ ద్వారా అదనంగా మరో 4 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ డెయిరీ ద్వారా పాడి రైతుల వద్ద ఉన్న ఆవులకు ఆర్టిఫిషియల్ సెమన్ ఇంజక్షన్ ఇస్తారు. ఈ అత్యాధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా తయారైన ఈ ఇంజక్షన్ ద్వారా సుమారు 96 శాతం పెయ్య దూడలే పుట్టుకొస్తాయి. తద్వారా సుమారు ఒకటిన్నర లేదా రెండేళ్లలో పాడి ఉత్పత్తి ఇంతకు రెట్టింపు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ రెండు పరిశ్రమల వల్ల అటు రైతుకు ఆదాయంతో పాటు ఇటు ప్రత్యక్షంగా, పరోక్షంగా నాలుగైదు వేల ఉద్యోగాలు స్థానికులకు లభించనున్నాయి.

నడిమూరులో సోలరైజేషన్‌కు ప్రారంభోత్సవం

కుప్పం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో సోలరైజేషన్ చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పం. నియోజకవర్గ పరిధిలో రెస్కో సర్వే ద్వారా గుర్తించిన 53,314 గృహాలకు రూఫ్‌టాప్ ఉన్నట్లు ఇప్పటికే లెక్కలు కట్టారు. ఈ గృహాలన్నింటికీ కలిపి 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడానికి వీలుపడుతుంది. తద్వారా 100 శాతం గృహాలకు సోలార్ విద్యుత్తు ఇవ్వాలన్నది లక్ష్యం.ఇందుకోసం మోడల్‌గా కుప్పం మండలంలోని నడిమూరును ఎంచుకున్నారు. సోలరైజేషన్ ప్రాజెక్టును నడిమూరులో సీఎం ప్రారంభించనున్నారు.

రూ.100 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి

కుప్పం నియోజకవర్గానికి గుండెకాయ అనదగిన కుప్పం మున్సిపాలిటీని రూ.100 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. గతంలో రూ.456 కోట్లతో పనులకు అంచనాలు తయారు చేశారు కానీ అది మధ్యలో ఆగిపోయింది. నిధులను ఇప్పుడు రూ.100 కోట్లకు కుదించారు. ముఖ్యమంత్రి పర్యటన లోపల, ఆ నిధులకు సరిపడా అభివృద్ధి పనులు ఎంపికచేసి జీవో విడుదల చేయనున్నారు.ఈ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

మహిళల్లోని పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ (అలిప్) అనే ఎన్జీవోను కుప్పం తీసుకొస్తున్నారు. ఈ ఎన్జీవో కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానమై మహిళలకు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది. పలార్లపల్లెలో ప్రస్తుతానికి దీనికోసం కేటాయించిన 5 ఎకరాలలో మహిళా శక్తి భవన్ ఏర్పాటు చేస్తారు. నియోజకవర్గంలో ఏ పరిశ్రమపై మహిళలకు ఆసక్తి ఉందో, మార్కెటింగ్‌కు అవకాశం ఉందో సర్వేచేసి, సంబంధిత మిషనరీ ఈ మహిళా శక్తి భవన్‌లో అమరుస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలు పెట్టుబడి లేకుండా ఈ మిషనరీ ఉపయోగించి, కేవలం ముడి సరకులు మాత్రం ఉపయోగించి ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ అలిప్ ప్రాజెక్టుకు కూడా సీఎం శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. వీటితోపాటు ఇంకా పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడానికి అధికార వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి.

సంవత్సరాదిన విషాదం

- కుశస్థలి నదిలో విద్యార్థి గల్లంతు
- మూడు గంటల తర్వాత మృతదేహం లభ్యం

నగరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):అందరూ ఆంగ్ల సంవత్సరాది వేడుకల్లో మునిగి తేలుతున్న సమయాన నగరి పట్టణ పరిధిలో విషాదం నెలకొంది. ఇందిరానగర్‌కు చెందిన మజీద్(15)బుధవారం సాయంత్రం 4.30 గంటలకు కుశస్థలీ నదిలో కొట్టుకుపోయాడు.నగరి వశిష్ట పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మజీద్ సరదాగా స్నేహితులతో కలిసి రామ్‌నగర్.సి ఏరియాకి సమీపంలో ఉన్న కుశస్థలీ నది వద్దకు వెళ్లాడు.పొరబాటున కాలువలో పడి అదృశ్యమయ్యాడు. భయభ్రాంతులకు గురైన స్నేహితులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. సుమారు మూడు గంటలకు పైగా గాలించిన తర్వాత నదిలో మజీద్ మృతదేహం లభ్యమైంది.మజీద్ మృతదేహం చూసిన కుటుంబసభ్యులు,బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.



విద్యార్థి మజీద్ (ఫైల్ ఫొటో)



నదిలో బాలుడి కోసం గాలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

SANTOOR
సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN

అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.

తిరుపతి :
నెహ్రూ మునిసిపల్ హై స్కూల్ గ్రౌండ్
స్విమ్స్ సర్కిల్ ఎదురుగా
తేది : 05-01-2025, ఉ॥ 10.00 గం॥కు
వివరాలకు సంప్రదించండి
99854 06988, 97036 18705

చిత్తూరు :
PVKN డిగ్రీ కళాశాల గ్రౌండ్స్
గిరింపేట, చిత్తూరు
తేది : 05-01-2025, ఉ॥ 10.00 గం॥కు
వివరాలకు సంప్రదించండి
90107 05143, 99854 11584

మదనపల్లి :
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ఆర్.టి.సి.బస్టాండ్ ధ్ధర, మదనపల్లి
తేది : 05-01-2025, ఉ॥ 10.00 గంటలకు
వివరాలకు సంప్రదించండి
94403 55397, 99854 17476

మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-

యవ్వనపు చర్మ రహస్యం
SANTOOR Sandal & Turmeric Skin Moisturising

Chillies
Air Bypass Road - 9248026999
KT Road - 9248026111
Near Grand World, Akkarampalli - 7036667777

GJM SUKHIBHAVA A/c Mahal
Package Starts Rs. 3,75,000
Obanapalle, Santhapet, Chittoor
GJM CHARITABLE FOUNDATION - CHITTOOR

శ్రీ జ్ఞానాంబిక NAAC A+ అటానమస్ డిగ్రీ కళాశాల
ఆర్.టి.సి.బస్టాండ్ దగ్గర, మదనపల్లి

RK జ్యువెలర్స్
8-XI-312, R.R. Street, Madanapalle, Annamayya Dist., A.P.

నిబంధనలు - మహిళలు మాత్రమే పాల్గొనాలి ■ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి ■ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి వుండాలి ■ ముగ్గు, రంగులు వగైరాలు పోటీదారులే తెచ్చుకోవాలి ■ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం రెండు గంటలు

Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారదోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రీయ వ్యవసాయం ✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు.
ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148

కొత్త ఏడాదిలో కొంగొత్త లక్ష్యాలు

- మూడు ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి
- ఆంధ్రజ్యోతితో జిల్లా ఎమ్మెల్యేల మనోగతం

చిత్తూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాదిలో ఎమ్మెల్యేల ప్రాధాన్యతలేంటి?అందుకు వారెంచుకున్న కార్యాచరణ ఏమిటనే విషయంపై ఆంధ్రజ్యోతి జిల్లాలోని శాసనసభ్యులతో మాట్లాడింది.తమ తమ నియోజకవర్గాల్లో మూడు ప్రధాన సమస్యల్ని వివరించిన వారు పరిష్కారానికి కూడా హామీ ఇచ్చారు.

రోడ్ల విస్తరణ, నీటి సమస్య,వర్శిటీ ఏర్పాటు



- చిత్తూరు నగరాన్ని దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న సమస్య రహదారుల విస్తరణ. నగరానికి బయట రోడ్లు అభివృద్ధి చెందాయి. లోపల అభివృద్ధికి నోచుకోలేదు. కొత్త ఏడాదిలో ప్రధానమైన హైరోడ్డు సహా నగరంలోని అన్ని వైపులా ఉన్న రహదారుల్ని విస్తరిస్తాం.
- చిత్తూరు నగరానికి తాగునీటి సమస్య పరిష్కారం సుదీర్ఘ సమస్యగా మారింది. అడవిపల్లె రిజర్వాయర్ నుంచి చిత్తూరుకు నీళ్ల తెచ్చే పనుల్ని వైసీపీ ఆపేసింది. మేం మళ్లీ ప్రారంభించాం. ఇటీవల అడవిపల్లె రిజర్వాయర్‌కు చెందిన 0.785 టీఎంసీల నీటిని చిత్తూరుకు కేటాయించేలా ప్రభుత్వ అనుమతులు తెచ్చుకున్న విషయం తెలిసిందే. త్వరలో నీళ్లను కూడా తెస్తాం.
- జిల్లాలో చెప్పుకోదగ్గ విద్యాసంస్థలు లేవు. చిత్తూరులో యూనివర్శిటీ ఏర్పాటు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాం. సీఎం దృష్టికి తీసుకెళ్లి చర్చించాం. కొత్త ఏడాదిలో సాధ్యమయ్యేలా కృషి చేస్తాం. అలాగే కేంద్రీయ విద్యాలయ కూడా ఏర్పాటయ్యే ప్రణాళిక చేస్తున్నాం. ఇప్పటికే కేంద్ర బృందం చిత్తూరులో స్థల పరిశీలన చేసిన విషయం తెలిసిందే.

- జగన్మోహన్, చిత్తూరు

ఏనుగులు, నీటి సమస్య, ఎలక్ట్రిఫికేషన్



- గజదాడులతో ఆస్తి, ప్రాణ నష్టం తీవ్రంగా జరుగుతోంది.కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెప్పించడం ద్వారా మదపుటేనుగుల్ని కంట్రోల్ చేయడంతో పాటు ఎలిఫెంట్ టూరిజాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. దీన్ని ఈ ఏడాది పూర్తి చేస్తా.
- గంగన్నశిరస్సు జలపాతం నీటిని కౌండిన్య రిజర్వాయర్‌కు మళ్లించడం ద్వారా పలమనేరు తాగునీటి సమస్యను పరిష్కరించడం,పలమనేరు పెద్దచెరువు నీటిని కలుషితం చేస్తున్న మురుగునీటిని సాగునీటిగా మార్చేందుకు ఎస్టీపీ నిర్మాణం,కైగల్ ప్రాజెక్టును పూర్తి చేసి వి.కోట, బైరెడ్డిపల్లె మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.
- మా నాన్న రామకృష్ణారెడ్డి పుంగనూరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గం మొత్తాన్ని ఎలక్ట్రిఫికేషన్ చేశారు. ఇప్పుడు నేను వంద శాతం విలేజ్ కనెక్టివిటీ పనుల్ని పూర్తి చేస్తా. ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద పనుల్ని చేస్తున్నాం. మార్చిలోగా పూర్తి చేస్తాం.

- అమరనాథ రెడ్డి, పలమనేరు

చెరువుల అనుసంధానం, మార్కెట్ కమిటీ సౌకర్యాలు



- ఎన్టీఆర్ జలాశయాన్ని 32 చెరువులకు అనుసంధానం చేసే ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం.గతంలో పిలిచిన టెండరును పునరుద్ధరించి పనుల్ని వేగవంతం చేస్తాం.జీడీనెల్లూరు, ఎస్‌ఆర్‌పురం, పెనుమూరు మండలాలకు సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.
- పెనుమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కార్వేటినగరం మండలంలోని కత్తిరపల్లె పీహెచ్‌సీ పనులు త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తాం.
- ఎస్‌ఆర్‌పురంలో వైసీపీ ప్రభుత్వం మార్కెట్ కమిటీని మంజూరు చేసిందేగానీ, భూమి, భవనాలు కేటాయించలేదు. అవసరమైన భూమిని సేకరించి కొత్తపల్లిమిట్ట వద్ద మార్కెట్ కమిటీ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అలాగే మండల కేంద్రంలో రైతుబజార్ కాంప్లెక్స్ కూడా నిర్మిస్తాం.

-థామస్, జీడీనెల్లూరు

ఉపాధి కల్పన, రహదారుల నిర్మాణం



- చెన్నైకు పొరుగున వుండడంతో నగరి నియోజకవర్గం లో పరిశ్రమల ఏర్పాటుకు అపార అవకాశాలున్నాయి. కోసలనగరంలో వేల ఎకరాల భూమి కూడా సిద్ధంగా ఉంది. ఇప్పటికే సీఎం చంద్రబాబును కలిసి విన్నవించా. పరిశ్రమలను ఏర్పాటు చేయించేందుకు మరింతగా ప్రయత్నం చేస్తా.
- గత ప్రభుత్వం ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిన రహదారుల్ని బాగు చేసే బాధ్యత ఇప్పటికే తీసుకున్నాం. నియోజకవర్గంలో ఎక్కడా చిన్న గుంత కూడా లేకుండా అన్ని రహదారుల్ని అభివృద్ధి చేస్తాం.
- గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్‌ను మళ్లీ గాడిలో పెడుతున్నాం. అప్పట్లో జరిగిన ఇసుక, మట్టి, బియ్యం అక్రమ రవాణాలను అడ్డుకుంటున్నాం. స్వయంగా నేనే రంగంలోకి దిగి పోలీసులకు చెప్పి అదుపు చేస్తున్నా. శాంతిభద్రతల్ని అదుపులోకి తెస్తాం.

- భానుప్రకాష్,నగరి

నిరుద్యోగ సమస్య, ఆత్మగౌరవం



- నియోజకవర్గంలో మామిడి రైతులు అధికంగా ఉన్న విషయం తెలిసిందే. ప్రతి ఏడాదీ ఏదో ఓ కారణంగా వాళ్లు నష్టపోతూనే ఉన్నారు. వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తా.
- పరిశ్రమలను రప్పించడం, జాబ్‌మేళాలు నిర్వహించడం ద్వారా నిరుద్యోగ సమస్య తీరుస్తా. స్వయం ప్రతిపత్తితో బతకాలనుకునేవారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందేలా చూస్తా.
- ఏ గ్రామానికి కూడా ప్రాథమిక అవసరాలు తీరలేదని బాధ ఉండకూడదు. ఏ దళితుడు కూడా సగౌరవంగా బతకలేకపోతున్నాననే బాధ ఉండకూడదు. ఏ బీసీ ఆత్మగౌరవానికి కూడా భంగం వాటిల్లకూడదు. కొత్త ఏడాదిలో ఇవి నా ప్రధాన కర్తవ్యాలు.

- మురళీమోహన్, పూతలపట్టు

తిరుమల అన్నప్రసాద భవనంలో మరో కియోస్క్

తిరుమల, జనవరి1(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాద భవనంలో విరాళాల సమర్పణ కోసం టీటీడీ బుధవారం మరో కియోస్క్‌ను ప్రారంభించింది. అన్నప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళాలు అందించేందుకు ఇప్పటికే సౌత్ ఇండియన్ బ్యాంక్ అందజేసిన కియాస్క్‌ను టీటీడీ డిసెంబరు నెలలో ప్రారంభించింది. తాజాగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విరాళంగా ఇచ్చిన మరో కియోస్క్‌ను బుధవారం టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రారంభించారు. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు తక్కువ మొత్తాన్ని (రూ.1 నుంచి రూ.99 వేల వరకు) కూడా విరాళంగా అందజేయవచ్చు. కియాస్క్‌లోని క్యూఆర్ కోర్డును స్కాన్ చేసి యూపీఐ ద్వారా విరాళాలు టీటీడీ ఖాతాలో జమచేయవచ్చు.

రెండు మండలాలకు ఇన్‌చార్జి తహసీల్దార్ల నియామకం

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఖాళీ అయిన రెండు మండలాలకు ఇన్‌చార్జి తహసీల్దార్లను నియమిస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. గంగవరం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బైరెడ్డిపల్లి తహసీల్దార్ మాధవరాజును, పెద్దపంజాణి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పలమనేరు తహసీల్దార్ ఇన్బనాధన్‌ను నియమిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గానికి చెందిన గంగవరం తహసీల్దార్ జి.ఎల్. శివకుమార్, పెద్దపంజాణి తహసీల్దార్ ఎం.ఎస్. ప్రసన్నకుమార్ సోమవారం రాత్రి తప్పతాగి రెవిన్యూశాఖకు తలవంపులు తెచ్చే విధంగా కృష్ణకుమార్ అనే రియల్టర్‌పై దాడిచేసిన సంఘటన తెలిసిందే. ఈ సంఘటనకు బాధ్యులైన ఇద్దరు తహసీల్దార్లను మంగళవారం కలెక్టర్ సస్పెండ్ చేశారు. వారి స్థానంలో ఇన్‌చార్జి తహసీల్దార్లను నియమించారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు రెండునెలలు పొడిగింపు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగిసిన నేపథ్యంలో కార్డుల కాలపరిమితిని రెండునెలల పాటు అనగా 2025 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 2024 డిసెంబరు 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే గడువు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రారంభమైన రేషన్ సరుకుల పంపిణీ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కార్డుదారులకు జనవరి నెలకు సంబంధించిన నిత్యావసర వస్తువుల పంపిణీ బుధవారం నుంచి ప్రారంభమైందని డీఎస్వో శంకరన్ తెలిపారు. జిల్లాలో 5,43,505 రేషన్ కార్డులు ఉండగా, ప్రతి కార్డుదారుడికి కుటుంబంలోని వ్యక్తికి 5కేజీల ఉచిత బియ్యం, కుటుంబానికి రెండు లేదా మూడు కిలోల జొన్నలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కేజీ కందిపప్పు రూ.67, అరకిలో చక్కెర రూ.17 చొప్పున నగదుకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

స్విమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స



తిరుపతి(వైద్యం), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కడుపులో అవయవాలు పూర్తిగా చెడిపోయి స్విమ్స్‌కు వచ్చిన 32 ఏళ్ల వ్యక్తికి గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ వచ్చిన సదరు వ్యక్తికి వైద్య పరీక్షలు చేయగా కడుపులో పేగులు, చాతిలో పూర్తిగా ఇన్‌ఫెక్షన్ అయ్యి చీముతో నిండి కుళ్లి ఉండటాన్ని గుర్తించామని చెప్పారు. ఐసీడీ ట్యూబ్ ద్వారా రోగి చాతిలో చేరిన చీమును తొలగించడమేగాక అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసి, రోగి ప్రాణాలు నిలబెట్టామని వివరించారు. వారం రోజుల తర్వాత రోగి పూర్తిగా కోలుకోవడంతో బుధవారం డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలో వైద్యులు శివరామకృష్ణ, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.

సీఎం చంద్రబాబుకు టీటీడీ వేదాశీర్వచనం



నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉండవల్లిలోని నివాసంలో టీటీడీ వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. టీటీడీ ఈవో శ్యామలరావు సీఎంకు టీటీడీ డైరీ, క్యాలెండరును అందజేశారు. వేదపండితులు శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. అలాగే, విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు కూడా టీటీడీ వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఈసందర్భంగా ఈవో శ్యామలరావు శ్రీవారి లడ్డూప్రసాదాలు, డైరీ, క్యాలెండర్లు అందించారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి





కొత్త శానంబట్లలో జల్లికట్టు



చంద్రగిరి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో బుధవారం పశువుల పండుగ(జల్లికట్టు) నిర్వహించారు. పరిసరాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పశువులను తీసుకొచ్చారు. వీటికి కొమ్ములు చెలిగి, రంగులు వేసి కొప్పులను తొడిగారు. నాయకులు, సినీనటులు, దేవుళ్ల ఫొటోలతో అలంకరించారు. రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలతో పాటు, నగదు, దుస్తుల, విలువైన వస్తు సామగ్రిని కట్టారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో గ్రామ నడివీధిలో పశువులను గుంపులుగా వదిలారు. వేలాది మంది యువకులు అల్లె అవతల నిలబడ్డారు. కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. చెక్కపలకలను చేజిక్కించుకోవడంలో యువకుల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కొందరు కింద పడటంతో పదిమందికిపైగా తీవ్రంగాను.. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. చెక్క పలకలను చేజిక్కించుకున్న యువకులు ఉత్సహంగా కేరింతలు కొట్టారు. పశువుల పండగను తిలకించడానికి వచ్చిన వారందరికీ గ్రామస్తులు భోజనం, తాగునీటి సౌకర్యం కల్పించారు.

గోవిందా.. గోవిందా



తిరుమల శ్రీవారి ఆలయ ముందుభాగం మంగళవారం రాత్రి 11 గంటలకే భక్తులు, స్థానికులతో నిండిపోయింది. సరిగ్గా 12 గంటలు కాగానే ఆలయం వైపు తిరిగి శ్రీవారికి నమస్కరించారు. ఒక్కసారిగా గోవింద నామ స్మరణలు చేయడంతో ఆ ప్రాంతం మార్మోగింది. కొందరు కళ్లు మూసుకుని ప్రార్థనలు చేస్తూ కనిపించారు. వేకువజాము 4 గంటల వరకు ఆలయం ముందు భక్తుల సందడి నెలకొంది. ఇక, బుధవారం రోజు తిరుమలలో వీఐపీలు మినహా సాధారణ భక్తుల రద్దీ తక్కువగానే కనిపించింది.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

తెళ్లనీళ్లపల్లె స్కూల్ సమీపంలో చిరుత సంచారం

చౌడేపల్లె, జనవరి1 (ఆంధ్రజ్యోతి): చౌడేపల్లె మండలం తెళ్ళనీళ్లపల్లెలోని ఎంపీపీ స్కూల్ సమీపంలో చిరుత సంచరించిందన్న సమాచారంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవు తున్నారు. బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో చిరుత స్కూల్ సమీపంలో సంచరించి పొలాల్లోకి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. చిరుత సంచరించిన ప్రాంతంలో ఉన్న కాలి గుర్తులను గ్రామస్తులు ఫొటో తీసి అటవిశాఖ అధికారులకు పంపించారు. వారు అవి చిరుత అడుగులై ఉంటాయని జాగ్రత్తగా ఉండాలని సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు.

బోయకొండ ఆలయ ఈవో కారుపై కాంట్రాక్టరు దాడి

చౌడేపల్లె, జనవరి1(జనవరి):తన కారు అద్దాలను ఓ టెండర్‌దారు పగలకొట్టడంతో పోలీసులకు ఫిరాదు చేసినట్లు బోయకొండ గంగమ్మ ఆలయ ఈవో ఏకాంబరం తెలిపారు.ఆయన కథనం మేరకు... గత ఏడాది ఆలయంలో తీర్థం బాటిళ్లు నింపే టెండరును గౌతం దక్కించుకున్నాడు. ఒక్క బాటిల్ నింపేందుకు 50పైసలు చొప్పున టెండర్ పాడుకుని పనులు చేసుకుంటున్నాడు. ఆలయ అధికారులు తనకు బాటిల్స్ ట్రేలు సక్రమంగా సరఫరా చేయలేదని ఆదివారం మద్యం మత్తులో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రామనాథంతో గొడవపడ్డాడు. అంతేకాకుండా ఈవో పైకి కూడా ఘర్షణకు వెళ్లాడు. కార్యాలయం ముందు పార్క్ చేసి ఉన్న ఈవో ఏకాంబరం కారు అద్దాలను పగలకొట్టడంతోపాటు, రామనాథం ద్విచక్ర వాహనాన్ని కూడా ధ్వంసం చేశాడు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు.గౌతం మాత్రం తనకు సక్రమంగా తీర్థం నింపడానికి బాటిల్స్, ట్రేలు ఇవ్వలేదని, బిల్లులు సైతం సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. ఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరావు తెలిపారు.



కిక్కిరిసిన ముక్కంటి ఆలయం

శ్రీకాళహస్తీశ్వరాలయం బుధవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సుమారు 28 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రూ.200 శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా 1,773మంది, రూ.50ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా 3,001మంది దర్శించుకున్నారు. ఇక రూ.500 రాహుకేతు టిక్కెట్ల ద్వారా 977మంది, రూ.750 టిక్కెట్ల ద్వారా 320, రూ.1,500 టిక్కెట్ల ద్వారా 84మంది, రూ.2,500 టిక్కెట్ల ద్వారా 78మంది, రూ.5వేలు టిక్కెట్ల ద్వారా 31మంది భక్తులు పూజలు చేయించుకున్నారు. ఇక ఐదు రకాల ప్రసాదాలు కలిపి 27,009 అమ్ముడైనట్లు ఆలయ అధికారులు తెలిపారు.

- శ్రీకాళహస్తి, ఆంధ్రజ్యోతి





బులుగు పోయె.. పసుపు వచ్చె.. ధాం..ధాం..ధాం!

వైసీపీ అధికారంలో ఉన్నపుడు ప్రభుత్వ భవనాలకీ, ప్రభుత్వం కట్టించిన పేదల ఇళ్లకీ, ఆఖరికి చెట్లకీ, కరెంటు స్తంభాలకు కూడా పార్టీ రంగులేసి నవ్వుల పాలయ్యారు. ప్రభుత్వ సొమ్ముతో పార్టీ సోకులా అని విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా జగన్ బాటలోనే నడుస్తున్నట్లు ఉంది. దామినేడులోని ఇందిరమ్మ ఇళ్ల రిపేరు పనులు చేస్తూ పనిలోపనిగా పసుపు రంగు వేస్తున్నారు. అధికారుల అత్యుత్సాహమో.. నాయకుల ఆదేశమో గానీ దారిన పోయేవారు ఈ రంగు చూసి.. 'అప్పుడు వారూ.. ఇప్పుడు వీరూ.. సేమ్ టు సేమ్' అనుకుంటున్నారు.

- తిరుచానూరు, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PLOT FOR SALE
6 లక్షలకే తిరుపతి IISER ఆనుకొని ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు అన్ని వసతులతో తక్కువ ధరకే. డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఫోన్ : 95027 74175 / 74162 11984.
AJT - 4871

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, టెస్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 224857

WANTED
Job Opportunity at Gurappa Parameswara Electrical and Civil Works Location: Tirupati, Andhra Pradesh.We are hiring for the following positions: 1.Accounts Executive: Proficient in Tally, GST, and financial management. 2.Procurement Executive: Skilled in vendor management and procurement coordination. 3.System Administrator: Knowledge of typing, MS Office, and basic computer skills. Eligibility: Any degree, age 25-35 years, open to male and female candidates. How to Apply: Send resumes to gpelectricalconstructions@gmail.com or call 81234 59658
AJT - 4879

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్రికెట్ పోటీల్లో విజేత వడ్డిపల్లె



క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన వడ్డిపల్లె జట్టు

సోమల, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరిగిన క్రికెట్ పోటీల్లో వడ్డిపల్లె జట్టు విజేతగా నిలిచింది. బుధవారం నంజంపేట, వడ్డిపల్లె జట్లు మధ్య సాగిన పోటీల్లో వడ్డిపల్లె జట్టు విజేతగా నిలిచింది. నంజంపేట జట్టు రన్నర్స్‌గా విజయం సాధించింది. విజేతలకు అనూబేగ్ రూ.10 వేలు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చాంద్‌బాషా, టీడీపీ జిల్లా మైనార్టీ సంఘ కార్యదర్శి అష్రఫ్ అలీ పర్యవేక్షించారు.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ఎంవీఆర్ విద్యార్థిని



విద్యార్థిని ప్రవీణ

గంగవరం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన పి.ప్రవీణ సౌత్‌జోన్ మహిళల వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ, కరస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో జరిగిన యూనివర్శిటీ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంవీఆర్ డిగ్రీ కళాశాల బీకాం రెండో సంవత్సరానికి చెందిన పి.ప్రవీణ హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచింది. యూనివర్శిటీ నుంచి వాలీబాల్ జట్టుకు ప్రవీణ ఎంపికైందని.. చెన్నై జేపీఆర్ యూనివర్శిటీలో 7వ తేదీ నుంచి జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ పోటీలకు హాజరు కావాలని ప్రకటించారన్నారు. చెన్నై యూనివర్శిటీలో 7వ తేదీ జరిగే సౌత్‌జోన్ పోటీలకు హాజరవుతుందని.. ఎంవీఆర్ కళాశాల తరపున సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి నివేశ స్థలం పంపిణీ

పలమనేరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పలమనేరు టీడీపీ కార్యాలయంలో ఏనుగు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నివేశస్థలం మంజూరు పత్రం అందించి మాట నిలబెట్టుకున్నారు. గంగవరం మండలం బండమీద జరావారిపల్లి గ్రామానికి చెందిన రెడ్డెప్ప, గౌరమ్మ దంపతులు గ్రామ సమీపంలోని పొలం వద్ద ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారు. గత నెల ఒంటరి ఏనుగు ఇంటిపై దాడి చేసిన ఇంటిని ధ్వంసం చేసింది. దీంతో ఆ కుటుంబం తమకు గ్రామంలో నివాస స్థలం ఇవ్వాలని ఎమ్మెల్యేను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పట్టా అందించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్‌గౌడు, ప్రతాపరెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు భోజనాలు



భోజనాలు అందిస్తున్న మధుమోహన్‌రావు

పలమనేరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పలమనేరులోని వివిధ ప్రాంతాల్లో వీధుల్లో ఉండే అభాగ్యులకు స్థానిక సామాజిక కార్యకర్త మధుమోహన్‌రావు బుధవారం మధ్యాహ్నం అన్నం ప్యాకెట్లు అందించారు. నూతన సంవత్సరం సందర్భంగా యాచకులకు భోజనం అందించడం సంతృప్తినిచ్చిందని.. అభాగ్యులను ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఆయన కోరారు.

అసంపూర్తి భవనంలో అసాంఘిక కార్యక్రమాలు



పెంగరగుంట గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వెలుగు భవనం

పలమనేరు, జనవరి 1 (ఆంధ్రజోతి): మండలంలోని పెంగరగుంట గ్రామం వద్ద అసంపూర్తిగా ఉన్న వెలుగు భవనం నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పెంగరగుంట పంచాయతీలోని స్వయం సహాయక సంఘాల మహిళల సమావేశాలు నిర్వహించుకునేందుకు 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.14 లక్షలు మంజూరు చేసింది. ఈ భవనం నిర్మాణం పూర్తి కాలేదు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం భవనాన్ని పట్టించుకోలేదు. దీంతో ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటి పడగానే మందుబాబులు ఈ భవనంలో చేరి మద్యం సేవిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న మల్లిచెట్ల దేవేంద్ర

పలమనేరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా ప్రతిఒక్కరూ ఓ మొక్కనైనా నాటి సంరక్షించాలని ప్రకృతి సంస్థ కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన పలమనేరులో స్థానికులతో కలిసి మదనపల్లి రోడ్డు పక్కన మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరి సహకారం ఉండాలని సూచించారు. ఇప్పటివరకు తాను 12 వేల మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం 2025 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు.

బీజేపీ మండలాధ్యక్ష ఎంపికను రద్దు చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

పెద్దపంజాణి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల పార్టీ అధ్యక్ష ఎంపికను రద్దు చేయాలని ఆపార్టీ నాయకులు బుధవారం పెద్దపంజాణిలో సమావేశమై డిమాండ్ చేశారు. పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వకుండా కొందరు పార్టీ అధ్యక్ష ఎంపిక చేశారని తెలిపారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ఫిర్యాదు చేశామని.. అందరి ఆమోదంతో ఎన్నికలు నిర్వహించి మండల పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రమణ, జిల్లా కిసాన్ మోర్చా శ్రీనివాసయాదవ్, మైనారిటీ మోర్చా బాషా, మాజీ స్వచ్ఛభారత్ అధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం, తోటి వెంకట్రమణ, సుబ్రహ్మణ్యం, పాండురంగాచారి, శివన్న, రామన్నయాదవ్, రెడ్డెప్ప, తులసప్ప, శ్రీనివాసాచారి, నాగరాజ, గంగప్ప, రాము, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

పెద్దపంజాణి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివాడి - శంకర్రాయలపేట మధ్యలో వెలసిన శ్రీకాళికాదేవి ఆలయంలో ఆంగ్ల నూతన సంవవత్సరం పురస్కరించుకుని బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సభ్యులు సురేష్, వెంకటరెడ్డి, అర్చకులు బసవరాజు పాల్గొన్నారు.

అమరనాథరెడ్డికి పలువురి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీవో భవాని, కార్యాలయ సిబ్బంది

పలమనేరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పలమనేరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకుల మధ్య ఎమ్మెల్యే అమరనాథరెడ్డి భారీ కేక్ కోసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. పలమనేరు ఆర్డీవో పి.భవాని, కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వి.కోట, పెద్దపంజాణి మండల టీడీపీ నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. ఎస్టీయూ, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర క్యాలెండర్లను, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం.. నిందితుడి అరెస్టు



నిందితుడి అరెస్టు చూపుతున్న పోలీసులు

బైరెడ్డిపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తీర్థం క్రాస్‌లో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంలో అక్రమంగా తరలిస్తున్న 480 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. జోగిండ్లుకు చెందిన నిందితుడు బాలసుబ్రహ్మణ్యంను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు బైరెడ్డిపల్లె ఎస్ఐ పరశురాముడు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రభుత్వ డ్రైవర్ల సంఘ నాయకులు

చిత్తూరు అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘ నాయకులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కల్సినవారిలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ తులసీగిరి, వైస్ ప్రెసిడెంట్ అన్బులియన్, కోశాధికారి సుబ్బరాజు, నాగరాజ, చంద్ర, అరుణ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- గుడుపల్లె, శాంతిపురంలలో కల్యాణోత్సవాలు
- కైగల్ జలపాతంలో పర్యాటకుల సందడి



పుంగనూరులో కల్యాణ వెంకటరమణస్వామి



కుప్పంలో భక్తులకు దర్శనమిచ్చిన తిరుపతి గంగమ్మ



గుడుపల్లెలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



కైగల్ జలపాతంవద్ద పర్యాటకుల సందడి



మల్లకొండలో మల్లేశ్వరుడు, పార్వతి ఉత్సవర్ల ఊరేగింపు



లక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ



నడింపల్లెలో వేంకటేశ్వస్వామి కల్యాణోత్సవం



ఎకోటూరిజం పార్కులో సందర్శకులు

కుప్పం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాది తొలిరోజైన బుధవారం కుప్పంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా ఆలయాలలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరణలు చేపట్టారు. పట్టణంలో వెలసిన ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయంలో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

●సోమల: సోమల అభయాంజనేయస్వామి, సాయిబాబా, బంగారు తిరుత్తణి, దుర్గంకొండ గార్గేయ మునీశ్వరస్వామి, ఇరికిపెంట సమీపంలోని మల్లేశ్వరస్వామి ఆలయాలు బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో సందడిగా మారాయి. సోమల వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు చేపట్టారు.

●కల్లూరు: పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి బుధవారం పులిచెర్ల మండలం దేవళంపేటలోని లక్ష్మీనరసింహస్వామి, కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

●సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లె అయ్యప్పస్వామి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం, స్థానిక బజారు వీధిలో వెలసిన అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయం, పుదిపట్లలో వెలసిన వైష్ణవి దేవి, పంచలింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

●పుంగనూరు: పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కల్యాణ వెంకటరమణస్వామి, భోగనంజుండేశ్వరస్వామి, సోమేశ్వరస్వామి, విరూపాక్షి మారెమ్మ, షిర్డీ డిసాయి బాబా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

●గుడుపల్లె: మల్లప్ప కొండపై వెలసిన మల్లేశ్వరస్వామి, గుడివంక సుబ్రహ్మణ్యస్వామి, గుడుపల్లెలోని వేంకటేశ్వరస్వామి, రాళ్ళగంగమ్మ, కనమనపల్లె శ్రీనివాసస్వామి, యామిగానిపల్లె ధర్మరాజుస్వామి, సిరిగిపల్లెలోని తిమ్మరాయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు.

●గుడుపల్లె: మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం జరిగింది.

●రామకుప్పం: మండలకేంద్రంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, వళ్ళీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, వేంకటేశ్వరస్వామి, పాలరేవుగడ్డలో బాలమురుగన్ ఆలయం, విజలాపురం వేణుగోపాలస్వామి ఆలయాల్లో పూజలు చేపట్టారు. పాలరేవుగడ్డ బాలమురుగన్ ఆలయంలో జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, నేతలు రామ్మూర్తి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ననియాలలోని ఎకో టూరిజం పార్కు జనంతో కిక్కిరిసిపోయింది.

● శాంతిపురం: శాంతిపురం మండలం నడింపల్లెలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీవారి కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ● బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లెలోని కోదండరామాలయం, శేషాద్రిస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరీ ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, బాటగంగమ్మ, నల్లాపురెమ్మ ఆలయం, తీర్థం-కోత్రిపల్లె కాళభైరేశ్వరస్వామి ఆలయం, కార్వేటికొండ ధ్యానాభిరామస్వామి ఆలయం, పట్నపల్లె కల్యాణవెంకన్న ఆలయం, కడపనత్తం నలగుంద్రాయస్వామి ఆలయం, దేవదొడ్డి అంకాళపరమేశ్వరీ ఆలయంలో విశేష పూజలు జరిగాయి. కైగల్ జలపాతంలో పర్యాటకులు రావడంతో సందడి నెలకొంది.

వరసిద్ధుడి సేవలో పలువురు ప్రముఖులు



ఆలయ పునర్నిర్మాణ దాత గుత్తికొండ శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఈవో

ఐరాల(కాణిపాకం), జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం వరసిద్ధుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామిని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ దంపతులు, చుడా చైర్మన్ కటారి హేమలత, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, ఆలయ పునర్నిర్మాణ దాత గుత్తికొండశ్రీనివాస్, సినీ నటుడు శ్రీనివాసులు రెడ్డి విడివిడిగా దర్శించుకున్నారు. వీరిని ఈవో పెంచలకిషోర్ ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటనారాయణ, ఏఈవో రవీంద్రబాబు, ఆలయ మాజీ చైర్మన్ మణి నాయుడు, నాయకులు గంగారపు హరిబాబు నాయుడు, మధుసూదనరావు, హేమాద్రి నాయుడు, పూర్ణచంద్ర, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు సన్మానం



చిత్తూరు రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరం, మండలంలో బుధవారం అర్ధరాత్రి నుంచి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీచైర్‌పర్సన్ గీర్వాణి, చంద్రప్రకాష్ నివాసంలో సందడి నెలకొంది. ఉదయం 6 గంటల నుంచి చిత్తూరు నియోజకవర్గంలోని చిత్తూరు రూరల్, గుడిపాల, చిత్తూరు నగరంతో పాటు జీడీ నెల్లూరు, తవణంపల్లి, పూతలపట్టు, బంగారుపాళ్యం, యాదమరి, పెనుమూరు పరిసర మండలాల నుంచి వందలాదిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. గీర్వాణి చంద్రప్రకాష్ దంపతులు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. అనంతరం జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి జయచంద్ర నాయుడు కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ప్రెస్‌క్లబ్ డైరీ ఆవిష్కరణ

చిత్తూరు సిటీ, జనవరి 1: స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో చిత్తూరు ప్రెస్‌క్లబ్ 2025 నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్యే జగన్మోహన్ బుధవారం ఆవిష్కరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

13న గోదాదేవి కల్యాణం

చిత్తూరు కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండ రామాలయంలో ఈనెల 13న ధనుర్మాస గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో సుబ్రమణ్యం నాయుడు, జేఈవో చెంగల్ రాయలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదాదేవి(ఆండాళ్), పెరుమాల్(శ్రీరంగనాథ)ల కల్యాణంలో పాల్గొనే భక్తులు ఆలయ సిబ్బంది వద్ద రూ.1116 చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆండాళ్ కల్యాణంలో పాల్గొనే భక్తులకు అమ్మవారి ప్రత్యేక కల్యాణోత్సవ వాయినంతో పాటు అక్షింతలు, కంకణాలు, తలంబ్రాలు అందజేయనున్నట్లు అర్చకులు వేణుగోపాల్ పేర్కొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి



సుబ్రహ్మణ్యం మృతికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

పెద్దపంజాణి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మండలంలో నిడిగుంట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించేవారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయుడు, మాజీ జిల్లా రైతు నాయకులు చెంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆనంద, మాజీ డైరెక్టర్ నాగరాజ, వేణుగోపాల్‌నాయుడు, శంకరరెడ్డి పాల్గొన్నారు.

పొగ మంచులోనే దుక్కులు



పొగ మంచులోనే పొలంలో దున్నుతున్న రైతు

సోమల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సోమలలో ఉదయం 9 గంటలైనా దట్టమైన మంచు కురుస్తున్నా తీవ్ర చలిలోనే రైతులు తమ పొలాల్లో ట్రాక్టర్లతో దుక్కులు చేస్తున్నారు. మంచు తీవ్రత అధికంగా ఉండటంతో వరి నార్లు పెరుగుదల లేదు. టమోటా సీజన్‌కు పొలాలను దుక్కులు చేసుకుంటున్నారు. ప్రస్తుతం టమోటా నాట్లు వేసి పొలాల్లో మంచు ప్రభావంతో చీడపీడల ప్రభావం అధికంగా ఉంది. వ్యవసాయ పనులు ఆలస్యంగా సాగుతున్నాయి. సాయంత్రం 6 గంటలకే మంచు కురుస్తోంది.

ఎంపీ దగ్గుమళ్లకు శుభాకాంక్షలు

వెదురుకుప్పం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుకు వెదురుకుప్పం మండలం తెల్లగుండ్లపల్లెకు చెందిన ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రికుమార్, బీజేపీ జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేంద్ర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి సత్కరించారు.

ఖజానాశాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా కార్యాలయంలో ఏపీ ట్రెజరీ అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ రూపొందించిన 2025 టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జిల్లా ఖజానా డీడీ ఎం.రామచంద్రన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

పూతలపట్టు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తుతెలియని యువకుడు లాక్కెళ్లాడు. పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ కథనం మేరకు... పెనుమూరు మండలం సాతంబాకం గ్రామానికి చెందిన సోకమ్మ బుధవారం పూతలపట్టు మండలం ఎర్రచెరువుపల్లి గ్రామంలో వున్న తన కుమార్తె ఇంటికి వెళ్లి, తిరిగి స్వగ్రామానికి నడిచివెళ్తుంది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ యువకుడు ఆమెను పలకరిస్తూ ఉన్నఫలాన మెడలో వున్న నాలుగున్నర సవర్ల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి



మృతదేహం వద్ద విచారిస్తున్న పోలీసులు

కుప్పం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. కుప్పం పట్టణంలో కాగితాలు ఏరుకుని జీవించే శాంతి (35) బుధవారం పాత రైల్వే గేటు వద్ద పట్టాలు దాటుతుడగా గూడ్స్ రైలు ఢీకొంది. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని మాజీ వలంటీర్ మృతి



మృతిచెందిన హరీష్

సోమల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సోమల-సదుం మార్గంలోని అభయాంజనేయ ఆలయ సమీపంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతిచెందాడు. సోమలలో వలంటీరుగా పనిచేసిన గన్నా హరీష్ కుమార్ (30) అభయాంజనేయస్వామి ఆలయం వద్దకు వెళ్లి తిరిగి నడుచుకుంటూ సోమలకు వస్తుండగా మార్గమధ్యలోనే తిరుపతి వైపు నుంచి వచ్చిన ఓ భారీ వాహనం ఢీకొంది. ప్రమాదంలో హరీష్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేలపై దాడి.. ఇద్దరి అరెస్టు



పట్టుబడిన గంగిరెడ్డి, వెంకటరమణలు

చౌడేపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కోడిపందెం ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని దిగువపల్లె పంచాయతీ మొట్లపల్లె సమీపంలోని కొండ వద్ద పెద్దూరుకు చెందిన గంగిరెడ్డి, వెంకటరమణలు కోడి పందెం ఆడుతుండగా అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3 వేలు, 2 కోడి కత్తులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కిరణ్, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని కార్మికుడి మృతి



మృతి చెందిన రాజన్న

చౌడేపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌడేపల్లె మండలంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ నాగేశ్వరావు కథనం మేరకు.. మండలంలోని అప్పినేపల్లెకు చెందిన తలారి రామన్న కుమారుడు రాజన్న(50) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అర్ధరాత్రి బోయకొండ సమీపంలోని పక్కిరాజపురం వద్ద నడుచుకుంటూ వెళుతుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరసిద్ధుడి సేవలో పలువురు ప్రముఖులు


ఆలయ పునర్నిర్మాణ దాత గుత్తికొండ శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఈవో

ఐరాల(కాణిపాకం), జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం వరసిద్ధుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామిని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ దంపతులు, చుడా ఛైర్మన్ కటారి హేమలత, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, ఆలయ పునర్నిర్మాణ దాత గుత్తికొండశ్రీనివాస్, సినీ నటుడు శ్రీనివాసులురెడ్డి విడివిడిగా దర్శించుకున్నారు. వీరిని ఈవో పెంచలకిషోర్ ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటనారాయణ, ఏఈవో రవీంద్రబాబు, ఆలయ మాజీ ఛైర్మన్ మణి నాయుడు, నాయకులు గంగారపు హరిబాబు నాయుడు, మధుసూదనరావు, హేమాద్రి నాయుడు, పూర్ణచంద్ర, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు పలువురి శుభాకాంక్షలు


ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

నగరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తిరుపతిలోని ఆయన స్వగృహానికి తరలివెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నోట్‌పుస్తకాలు, పెన్‌లు కొందరు ఇవ్వగా, మరి కొందరు పూలబొకేలు, పండ్లతో శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు.

విజయపురం: నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను విజయపురం మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి చినబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు నారాయణరాజు, సుధాకర్‌రాజు, మురళీ నాయుడు, గజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళికి ...



పూతలపట్టు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు అధికారులు, కూటమి నాయకులు బుధవారం ఎమ్మెల్యే మురళీమోహన్‌ను కలిసి శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, డాక్టర్ కృష్ణమూర్తి, షణ్ముగం, చుడా ప్లానింగ్ ఆఫీసర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు సన్మానం


చంద్రప్రకాష్, జయచంద్రనాయుడులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

చిత్తూరు రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరం, మండలంలో బుధవారం అర్ధరాత్రి నుంచి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీఛైర్‌పర్సన్ గీర్వాణి, చంద్రప్రకాష్ నివాసంలో సందడి నెలకొంది. ఉదయం 6 గంటల నుంచి చిత్తూరు నియోజకవర్గంలోని చిత్తూరు రూరల్, గుడిపాల, చిత్తూరు నగరంతో పాటు జీడీ నెల్లూరు, తవణంపల్లి, పూతలపట్టు, బంగారుపాళ్యం, యాదమరి, పెనుమూరు పరిసర మండలాల నుంచి వందలాదిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. గీర్వాణి చంద్రప్రకాష్ దంపతులు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. అనంతరం జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి జయచంద్ర నాయుడు కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. చంద్రప్రకాష్, జయచంద్ర నాయుడులను కార్యకర్తలు, నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు మోహన్‌రాజ్, శశికర్‌బాబు, మంజూష్, మేషాక్, రఘు, మనోహర్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న ఈ-ఆటో పునరుద్ధరణ


ఈ-ఆటోను ప్రారంభిస్తున్న మహేష్ నాయుడు

పాలసముద్రం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నిరుపయోగంగా ఉన్న ఈ-ఆటోను శ్రీకావేరిరాజుపురం సర్పంచ్ మహేష్ నాయుడు మరమ్మతులు చేయించి బుధవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో పూజలు నిర్వహించారు. 2018 సంవత్సరం చివరిలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 7 ఈ-ఆటోలను కొనుగోలు చేసి పాలసముద్రం ఎంపీడీవో కార్యాలయానికి అప్పగించింది. 2019లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఈ ఆటోలను వైసీపీ ప్రభుత్వం ఏ పంచాయతీకి కేటాయించకుండా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచి చేతులు దులుపుకుంది. సర్పంచ్ మహేష్ నాయుడు అందులో ఒక ఈ-ఆటోను ఎంపీడీవో కృష్ణమహేష్‌రెడ్డి వద్ద అనుమతి తీసుకుని మరమ్మతులు చేయించి ఇళ్ల వద్ద నుంచి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించడానికి ఉపయోగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యసాయి 'ప్రేమతరు'


మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు

చిత్తూరు కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శతాబ్ది జయంతి ఉత్సవాలలో భాగంగా సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు నగరంలోని మహావీర్ ఓవర్ బ్రిడ్జి సమీపంలోని అమృతంజేశ్వర ఆలయ ప్రాంగణంలో ప్రేమతరు కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అదే విధంగా గిరింపేట సత్యసాయి సంస్థాన్‌లో సాయిబాబాకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఎంపీ దగ్గుమళ్లకు శుభాకాంక్షలు

వెదురుకుప్పం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుకు వెదురుకుప్పం మండలం తెల్లగుండ్లపల్లెకు చెందిన ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రికుమార్, బీజేపీ జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేంద్ర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి సత్కరించారు.

ఖజానాశాఖ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా కార్యాలయంలో ఏపీ ట్రెజరీ అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ రూపొందించిన 2025 టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జిల్లా ఖజానా డీడీ ఎం.రామచంద్రన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించగా, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు డి. నరేష్‌బాబుతో పాటు ఏటీవోలు, ఎస్టీవోలు, ఖజానా సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

పూతలపట్టు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తుతెలియని యువకుడు లాక్కెళ్లాడు. పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ కథనం మేరకు... పెనుమూరు మండలం సాతంబాకం గ్రామానికి చెందిన సోకమ్మ బుధవారం పూతలపట్టు మండలం ఎర్రచెరువుపల్లి గ్రామంలో వున్న తన కుమార్తె ఇంటికి వెళ్లి, తిరిగి స్వగ్రామానికి నడిచివెళ్తుంది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ యువకుడు ఆమెను పలకరిస్తూ ఉన్నఫలాన మెడలో వున్న నాలుగున్నర సవర్ల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రెస్‌క్లబ్ డైరీ ఆవిష్కరణ

చిత్తూరు సిటీ, జనవరి 1: స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో చిత్తూరు ప్రెస్‌క్లబ్ 2025 నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్యే జగన్మోహన్ బుధవారం ఆవిష్కరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

గతుకుల రహదారిని పూడ్చండి సారూ...!


గుంతలమయంగా, చెరువును తలపిస్తున్న రాగిమానుపెంట రహదారి

బంగారుపాళ్యం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాగిమానుపెంట రహదారి గుంతలమయంగా మారింది. దాదాపు ఐదేళ్లుగా ఈ గుంతలను పూడ్చడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపకపోవడంతో ఈ రోడ్డు కాస్త వర్షానికి కూడా చెరువును తలపిస్తోంది. వర్షపు నీరు కారణంగా లోతు తెలియకపోవడంతో ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ రహదారి దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రహదారి గుండా సుమారు 15 గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం బంగారుపాళ్యానికి రావాల్సి ఉంటుంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఈ రోడ్డుపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నూతన సంవత్సరాది వేడుకలు


జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తల సంబరాలు

చిత్తూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్ని జిల్లా ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తమకు ఇష్టమైన ఆలయాలకు వెళ్లి దర్శించుకున్నారు. కాణిపాకం, బోయకొండ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అధికారులంతా చిత్తూరులో కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను, పోలీసులంతా ఎస్పీ మణికంఠను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిత్తూరులోని ఎంపీ దగ్గుమళ్ల, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్‌ల కార్యాలయాలు టీడీపీ కార్యకర్తలతో నిండిపోయాయి. పలమనేరులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి కార్యకర్తలతో కలిసి వేడుకల్ని జరుపుకున్నారు. జీడీనెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే థామస్‌కు టీడీపీ శ్రేణులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతిలోని తన నివాసంలో నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను పార్టీ శ్రేణులు, అధికారులు కలిశారు.

జిల్లా టీడీపీ కార్యాలయంలో

చిత్తూరు సిటీ: నూతన సంవత్సర సంబరాలను జిల్లా టీడీపీ కార్యాలయం, ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాల్లో, మాజీ ఎమ్మెల్యేల నివాసాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో తొలుత ఎన్టీయార్ విగ్రహానికి నివాళులర్పించి, భారీ కేక్ కట్ చేశారు. ● లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాల్లో పార్టీ నేతలు, కార్యకర్తల నడుమ భారీ కేక్ కట్‌చేశారు. నేతలు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నేతలు చంద్రప్రకాష్, జయచంద్ర నాయుడు, మోహన్‌రాజ్, సునీల్ కుమార్ చౌదరి, కటారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.


సీఆర్ రాజన్‌ను సన్మానిస్తున్న కటారి హేమలత తదితరులు

● గిరింపేటలోని మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ నివాసంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి కేక్ కట్‌చేశారు. ● కొంగారెడ్డిపల్లెలోని వైసీపీ కార్యాలయంలో ఆపార్టీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నేతలు కేపీ శ్రీధర్, అన్బు తదితరులు పాల్గొన్నారు.


చిత్తూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు - నగరిలో వినాయకస్వామి, సాయిబాబా - ఎస్ఆర్‌పురం సింధురాజపురంలో అభయాంజనేయస్వామి - వేపంజేరిలో లక్ష్మీనారాయణస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- పలు చోట్ల అన్నదానం

చిత్తూరు కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలోని పలు ఆలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక మహాలక్ష్మి గోదాదేవి, ఆంజనేయ సమేత వెంకటేశ్వర ఆలయంలో వేకువ జామున 3 గంటల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. గిరింపేట దుర్గాంబ ఆలయంలో, గుర్రప్ప నాయుడు వీధి అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. వాసవి కన్యకా పరమేశ్వరి, కామాక్షి అంబికా సమేత అగస్థీశ్వరాలయం, కట్టమంచి కులందేశ్వర, వరదరాజ, దొడ్డిపల్లె సప్తకన్నికల, సంతపేట కనకదుర్గ, రంగనాథ, గిరింపేట చిదంబరేశ్వర ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవత్ దర్శనం చేసుకున్నారు.

నగరి: నగరి పట్టణంలో కరియ మాణిక్యస్వామిని, ఓంశక్తి అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాజీవ్‌నగర్ కొండపై గల షిర్డీసాయి దివ్యధామంలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆంజనేయస్వామి, వినాయకస్వామి, బుగ్గకాశీ విశ్వేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యంస్వామి, గాయత్రీదేవి, దక్షిణామూర్తి ఆలయాలలో భక్తులు ఆయా దేవతా మూర్తులను దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. క్రైస్తవులు వేకువ జాము నుంచే ప్రార్థనలు జరిపారు.

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్‌పురం మండలంలోని సింధురాజపురంలో వెలసిన అభయాంజేయస్వామిని ప్రత్యేక పూలతో అలంకరించి, పూజలు చేశారు. పల్లేరుకాయకోన, గంగమ్మగుడి తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొటార్లపల్లె ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.బాలాజీనాయుడు, రమేష్‌నాయుడు, గంగాధరం బాల సుబ్రమణ్యం, పురుషోత్తంనాయుడు, మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

తవణంపల్లె: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామిని దర్శించుకొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోని పన్నూరులో ఆనందవల్లి ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో, జగన్నాథపురం శ్రీరామనామ క్షేత్రంలో, మహారాజపురం విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని ఆలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. జగన్నాథపురం శ్రీరామనామ క్షేత్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో రాంప్రసాద్‌శర్మ, వందవాసి మహేశ్‌శర్మ, బాలసుబ్రహ్మణ్యంశర్మ తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: మండల కేంద్రమైన గంగాధరనెల్లూరు అల్లియెల్లమ్మ, నల్లరాళ్లపల్లె వద్ద గంగాధరేశ్వరస్వామి, వేపంజేరిలో లక్ష్మీనారాయణస్వామి, అష్టలక్ష్మీ ఆలయం, తూగుండ్రంలో చలవెంకటేశ్వర పెరుమాళ్, వేల్కూరు, కొట్రకోన, సిద్దేశ్వరకొండ, వెజ్జుపల్లె, మహాదేవమంగళం గ్రామాల్లోని శివాలయాలు, ఎట్టేరి, సిద్ధేశ్వరకొండలో వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయాలు, మహాదేవమంగళం సమీపంలోని సంతాన వేణుగోపాలస్వామి, తమిళనాడు సరిహద్దు వడ్నేరిలో వినాయకస్వామి, కుమ్మరగుంటలో అంకాల పరమేశ్వరి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఓంశక్తి భక్తులు ఎగవూరు సత్యమ్మ ఆలయం నుంచి అల్లియెల్లమ్మ ఆలయం వరకు భజనలు చేస్తూ ర్యాలీగా వచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో జైన్ ఫ్యాక్టరీ మేనేజర్ షమీర్‌శర్మ, తూగుండ్రం ఆలయ ధర్మకర్త శేఖర్ మొదలి, వేపంజేరి ఆలయ మేనేజర్ నల్లా వెంకటేశులురెడ్డి, జిల్లా ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం అధ్యక్షుడు అన్నామలై పాల్గొన్నారు.


వెదురుకుప్పం మండలం డీఆర్ఎన్‌కండ్రిగ పంచముఖ ఆంజనేయ స్వామి అలంకరణ, కొండమల్లీశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం డీఆర్ఎన్‌కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో ఉన్న జ్ఞానప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పాలాభిషేకం నిర్వహించారు. సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన వసతి కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదం పంపిణీ జరిగింది. వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త, ప్రవాసాంధ్రుడు కృష్ణమోహన దంపతులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.

చర్చిల్లో న్యూఇయర్ వేడుకలు


గిరింపేట షెకినా చర్చిలో న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్ జోబ్ తదితరులు

చిత్తూరు కల్చరల్, జనవరి1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని చర్చిల్లో బుధవారం న్యూ ఇయర్ వేడుకలు వైభవంగా జరిగాయి. చర్చివీధిలోని టైన్ చర్చిలో నగర మేయర్ అముద పాల్గొని క్రీస్తును ప్రార్థించారు. పలమనేరు రోడ్డు క్యాథలిక్ చర్చిలో బైబిల్ ప్రార్థనల్లో నగరంలోని క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీటితో పాటు కొంగారెడ్డిపల్లె బీటీ కాంపౌండ్ చర్చిలో చిన్నారులు బాల ఏసును కీర్తిస్తూ ప్రార్థనలు చేశారు. గిరింపేట షెకినా చర్చిలో పాస్టర్ జోబ్ న్యూ ఇయర్ కేక్ కట్ చేసి బైబిల్ పఠనం చేశారు.

టెన్నికాయిట్ విజేత దావూద్ జట్టు

బంగారుపాళ్యం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలం నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం రాత్రి ఫ్లడ్ లైట్ల వెలుతురులో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోటీల్లో దావూద్ జట్టు విజేతగా నిలవగా, రన్నర్‌గా సునీర్ అహ్మద్ జట్టు, మూడవ స్థానంలో దాము జట్టు గెలిచాయి. గెలుపొందిన జట్లకు వరుసగా రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతి అందజేశారు.


ఫ్లడ్ లైట్ల వెలుతురులో టెన్నికాయిట్ ఆడుతున్న క్రీడాకారులు

బిహార్‌ను తలపించిన ఐదేళ్ల వైసీపీ పరిపాలన

- ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్


గంగాధరనెల్లూరులో మాట్లాడుతున్న డాక్టర్ థామస్

గంగాధరనెల్లూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): బిహార్‌ను తలపించే విధంగా రాష్ట్రంలో 2019-2024 వరకు వైసీపీ ప్రభుత్వపాలన సాగిందని, అలాంటి ప్రభుత్వ పాలన భవిష్యత్తులో ఈ రాష్ట్రానికి రాకూడదని ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని బుధవారం గంగాధరనెల్లూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో థామస్‌కు ఆరు మండలాలకు చెందిన కూటమి నేతలు శాలువలు కప్పి, పూలబొకేలు అందజేయగా, మరికొందరు విద్యాసామాగ్రిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీనేతలు ఎర్రగుంట్ల కృష్ణమ నాయుడు, వెంకటేష్, శ్రీధర్‌యాదవ్, స్వామిదాస్, దేవసుందరం, మోహన్‌నాయుడు, కామసాని కోదండరెడ్డి, హరీష్‌యాదవ్, నియాజ్‌అలీ, జ్యోతియాదవ్, దేవపత్ని కిరణ్ నాయుడు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: ప్రభుత్వ విప్ థామస్‌ను వెదురుకుప్పం, కార్వేటినగరం టీడీపీ నాయకులు, ఉద్యోగులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బోడిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నీటి సంఘ అధ్యక్షుడు దామోదరరెడ్డి శాలువ కప్పి సత్కరించారు. టీడీపీ నాయకులు గురుసాల కిషన్‌చంద్, బట్టే చాణిక్యప్రతాప్, బోడిరెడ్డి వెంకటరమణారెడ్డి, గాలిబాబు నాయుడు, బీఎం రవి, పి.మోహన్‌మురళి, రజనీకాంత్, శివరాంయాదవ్, వరప్రసాద్, కార్వేటినగరం మండల నాయకులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడును వెదురుకుప్పం టీడీపీ నేతలు గాలి బాబు నాయుడు, పట్టుబాల మునిరాజారెడ్డి, ధర్మారెడ్డి, శివరాంయాదవ్, రజనీకాంత్ తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సందడి

చిత్తూరు కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన చిత్తూరులోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక దేవదాయశాఖ కార్యాలయంలో ఏసీ చిట్టెమ్మను జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల ఈవోలు, పాలకమండళ్లు, అర్చక సమాఖ్య ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లాలోని డీవైఈవోలు, ఎంఈవోలు, పలు ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, ప్రైవేటు యాజమాన్యాల ప్రతినిధులు డీఈవో వరలక్ష్మిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్డీఏ పీడీ శ్రీదేవిని జిల్లాలోని గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీలు, ఏపీవోలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డ్వామా, జిల్లా అటవీశాఖ కార్యాలయాల్లో కూడా ఆయా శాఖాధిపతులకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రేవా రిసార్టులో నూతన సంవత్సర సంబరాలు

పాలసముద్రం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేవా రిసార్టులో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ విప్ థామస్ కేక్ కట్ చేశారు. పాలసముద్రం కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూలమాలు వేసి బొకేలు అందించారు. మండలంలో అన్ని ఆలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసు నాయుడు, జె.విజయ్‌కుమార్, శేఖర్‌రాజు, వాసుయాదవ్, వెంకటేశులు నాయుడు, ఆరుళ్‌నాథన్, సాంబశివన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రభుత్వ డ్రైవర్ల సంఘ నాయకులు

చిత్తూరు అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘ నాయకులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కల్సినవారిలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ తులసీగిరి, వైస్ ప్రెసిడెంట్ అన్బులియన్, కోశాధికారి సుబ్బరాజు, రాష్ట్ర సంఘ సభ్యులు నాగరాజ, చంద్ర, అరుణ్ తదితరులు ఉన్నారు.

13న గోదాదేవి కల్యాణం

చిత్తూరు కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండ రామాలయంలో ఈనెల 13న ధనుర్మాస గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో సుబ్రమణ్యం నాయుడు, జేఈవో చెంగల్ రాయలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.